క్లుప్తంగా

కబడ్డీ ఆడిన మంత్రి దామోదర



జోగిపేట(అందోల్): అందోల్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో 10వ జోనల్ లెవల్ (బాలికలు) గేమ్స్ ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. కబడ్డీ అండర్–17 ఫైనల్ పోటీలు ఇస్నాపూర్, వికారాబాద్ టీంల మధ్య జరిగిన మ్యాచ్‌కు మంత్రి టాస్ వేసి ప్రారంభించారు. స్థానిక పీఈటీల కోరిక మేరకు మంత్రి దామోదర కబడ్డీ ఆడి అందరిని ఆకట్టుకున్నారు. రెండు వైపులా కబడ్డీ అంటూ కూతతో 2 నిమిషాల చొప్పున ఆడారు. విద్యార్థినులు కేరింతలు కొట్టారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలో నిజాంపూర్ పోచమ్మ ఆలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. అలాగే, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మాలారెడ్డి, సీడీసీ రాంరెడ్డి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేను కమిటీ సభ్యు లు సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, లక్ష్మారెడ్డి,కరుణాకర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న నగేశ్ షెట్కార్

నారాయణఖేడ్: ఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను గురువారం ఖేడ్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా జెడ్పీ ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు నగేశ్ షెట్కార్ లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం అందించే పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కంగ్టి పీఏసీఎస్ చైర్మెన్ మారుతీ రెడ్డి, డైరెక్టర్లు ఉపేందర్‌రెడ్డి, బస్వరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీసెల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, ఖేడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ అలీ పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

పెద్దశంకరంపేట(మెదక్): పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ కమిటీలు సహకరించాలని ఎంఈఓ వెంకటేశం కోరారు. గురువారం తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థులకు ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

సీఐఎస్‌ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ కృష్ణ



అవగాహన కల్పిస్తున్న సనాతన కృష్ణ

పటాన్‌చెరు: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సీఐఎస్‌ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సనాతన కృష్ణ అన్నారు. గురువారం పటాన్‌చెరు మండలం భానూర్ జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో తమని తాము ఎలా రక్షించుకోవాలి, మంటలను ఎలా ఆర్పాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

జహీరాబాద్: పట్టణంలోని సరస్వతి శిశు మందిరం పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెపెన్నులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎస్.లాల్‌రెడ్డి, కార్యదర్శి టి.రఘునందన్ రెడ్డి, సభ్యులు మహిపాల్‌రెడ్డి, సంగ్రాం పాటిల్, వెంకటేశం, సంగమేశ్వర్, సిద్దన్న, బెజుగం లక్ష్మయ్య, శ్రీనివాసచారి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి నవ్వులు.. రేపటి ఆశలు



సదాశివపేట పట్టణంలో..



జహీరాబాద్: ఆర్‌ఎల్‌ఆర్ పాఠశాలలో..



జహీరాబాద్ టౌన్: విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

దివంగత నేత జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు దేశ ముఖ్యనాయకుల రూపాల్లో దర్శనమిచ్చారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. – సాక్షి నెట్‌వర్క్



మునిపల్లి: కేక్‌కట్ చేస్తున్న విద్యార్థులు



నారాయణఖేడ్: రైతు వేషధారణలో..



జిన్నారం: సంప్రదాయ వేషధారణలో చిన్నారులు



సదాశివపేట రూరల్‌లో..



న్యాల్‌కల్‌లోని శ్రీవాణి పాఠశాలలో..



పటాన్‌చెరు టౌన్: సాంస్కృతిక కార్యక్రమాల్లో..

పొగాకు ఉత్పత్తులపై అవగాహన

సంగారెడ్డి టౌన్ : పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని పొగాకు నియంత్రణ సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కుల్బగూర్ గ్రామంలో పొగాకు నియంత్రణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. పొగాకు సేవించడం వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామస్తులతో వాటికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శారద, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

● జేఏసీ కమిటీ జిల్లా అధ్యక్షుడు జావిద్‌అలీ



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు

సంగారెడ్డి జోన్: వికారాబాద్ జిల్లా దుద్యాల మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో కలెక్టర్, తహసీల్దార్‌లపై దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని టీఎన్జీఓ, జేఏసీ కమిటీ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వివిధ శాఖల జిల్లా అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిలో అధికారులు భాగస్వాములై విధులు నిర్వహిస్తుంటే దాడులు చేయడం సరికాదన్నారు. అధికారులకు రక్షణ కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: గ్రామాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలోని ఆర్‌ఎంపీ, పీఎంపీలు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల నియోజకవర్గ పరిధిలో జిల్లా వైద్యాధికారులు పలు క్లీనిక్‌లను తనిఖీలు చేసి సీజ్ చేశారని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని వారికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రిస్క్రిప్షన్లు, పరీక్షలు నిర్వహించకూడదని సూచించారు. ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం జిల్లా వైద్యాధికారిణి గాయత్రీదేవితో మాట్లాడి.. భవిష్యత్తులో ఆర్‌ఎంపీ, పీఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా పనిచేయకుండా చూస్తామని తెలియజేశారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఆర్‌ఎంపీలు

కమిషనర్‌ను నియమించాలని వినతి



కోమటిరెడ్డికి వినతిపత్రం ఇచ్చిన రాములు నేత

జహీరాబాద్ టౌన్: రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్‌ను నియమించాలని మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు రాములునేత మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డిని కోరారు. గురువారం జహీరాబాద్‌కు వచ్చిన మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాములు నేత మాట్లాడుతూ .. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అధికారులు సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, సమాచార హక్కు చట్టం కింది ఫిర్యాదు చేసిన వివరాలు ఇవ్వడం లేదన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ లేనందున అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమాచార హక్కు చట్టం కమిషనర్‌ను నియమింపచేయాలని కోరారు.

డీఎస్సీ అభ్యర్థుల వినతి

జహీరాబాద్: ఉపాధ్యాయుల కొరత కారణంగా ఉర్దూ మీడియం విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, బ్యాక్‌లాక్ చేసిన పోస్టులను డి–రోస్టర్ చేసి మెరిట్ అభ్యర్థుల ద్వారా భర్తీ చేయాలని డీఎస్సీ అభ్యర్థులు మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డిని కోరారు. గురువారం మంత్రి జహీరాబాద్ వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా పాఠశాలలు మూతపడకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఉజ్వల్‌రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

మునిపల్లి(అందోల్): అవసరమున్నా చోట గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ.. మంత్రి దామోదర సహకారంతో జిల్లాలోని ఆయా తాలుకా , మండలస్థాయిలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాల స్థానంలో కొత్త వాటిని నిర్మించడానికి కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రి దామోదర , జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ సహకారం తీసుకుంటానని తెలిపారు.

ధాన్యాన్ని మిల్లులకు చేర్చండి

● ఐఐడీసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి

కంది(సంగారెడ్డి): రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేర్చాలని టీజీ ఐఐడీసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని కలివేములలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి రోజు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని లారీల్లో మిల్లులకు పంపాలన్నారు. ధాన్యం తీసుకువచ్చేందుకు అవసరమైన గోనే సంచులను అందుబాటులో ఉంచాలన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా టార్పలిన్లు కేంద్రంలో ఉంచాలని సూచించారు. అలాగే, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నిర్మలారెడ్డి

ఒలింపిక్‌లో పతకాలు సాధించేలా..

● ఖేడ్ ఆర్డీఓ, డీఎస్పీ

నారాయణఖేడ్: ఒలింపిక్‌లో పతకాలు సాధించి, దేశ ప్రతిష్టను నిలబెట్టేలా క్రీడాకారులు ఎదగాలని ఆర్డీఓ అశోక చక్రవర్తి, డీఎస్పీ వెంకట్‌రెడ్డి సూచించారు. 6వ జోనల్‌స్థాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ క్రీడాపోటీలు బుధవారం నారాయణఖేడ్ గురుకులంలో ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నచిన్న దేశాలు ఒలింపిక్‌లో భారీగా పతకాలు సాధిస్తున్నాయని, మన దేశం నుంచి, మన ప్రాంతం నుంచి ఒలిపింక్‌లో పథకాలు సాధించేలా క్రీడాకారులు తయారవ్వాలని ఆకాంక్షించారు. ఓటమిపాలైన నైరాశ్యం చెందకుండా పోటీల్లో గెలుపొందేలా మంచి తర్ఫీదు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగారెడ్డి, స్పోర్ట్స్ ఇన్‌చార్జి లాలునాయక్, ఆయా పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఆర్డీఓ, డీఎస్పీ

కొనుగోళ్లు వేగవంతం చేయండి

అదనపు కలెక్టర్ మాధురి

హత్నూర(సంగారెడ్డి): పత్తి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి అన్నారు. గురువారం హత్నూర మండలం చందాపూర్ గ్రామ శివారులోని రామదూత పత్తిమిల్లు, కొన్యాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ మనోజ్ కలిసి పరిశీలించారు. రైతులు ఇప్పుడిప్పుడే కొనుగోలు కేంద్రాలకు పత్తిని తెస్తున్నారని, ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని చెప్పారు. పత్తిని సక్రమంగా తూకం వేయాలని తెలిపారు. సన్నరకం ధాన్యాన్ని నాణ్యాత ప్రమాణాలు పరిశీలించిన తరువాత కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వీరితో పాటు తహసీల్దార్ పర్వీన్ షేక్, ఏపీఎం దేవేందర్, సీసీ మహేష్ తదితరులున్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాధురి

కిరాణా దుకాణం దగ్ధం

నారాయణఖేడ్: మండలంలోని ర్యాకల్ గ్రామంలో గురువారం తెల్లవారుజామున విద్యుత్ షాక్‌తో కడ్పల్ నర్సింహులుకు చెందిన కిరాణా దుకాణం దగ్ధమైంది. దుకాణంలో ఉన్న టీవీ, ఫ్రిజ్, కిరాణా సామగ్రి మొత్తం కాలి బుడిదయింది. రూ.4 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని , తమ జీవనాధారం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ లక్ష్మీబాయి, నియోజకవర్గ బీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడు అంజాగౌడ్, మాజీ సర్పంచ్ అంజయ్య తదితరులు దుకాణాన్ని పరిశీలించి బాధితుడిని ఓదార్చారు.

సంక్షిప్త వార్తలు

◆ **మధుమేహ దినోత్సవ ర్యాలీ**

జోగిపేట(అందోల్): జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ జోగిపేట ఆధ్వర్యంలో గురువారం కళాశాల విద్యార్థులచే ర్యాలీని నిర్వహించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేడ్కర్ విగ్రహం, హనుమాన్ చౌరస్తా మీదుగా కొనసాగింది. నిత్య జీవితంలో మనిషి నడక, యోగాలను అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా జిల్లా కార్యదర్శిలు అనంతరెడ్డి, ఆకుల రాంబాబులు పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. లయన్స్ తరఫున ప్రతి శనివారం ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉచిత మధుమేహ చికిత్స శిబిరాన్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి సంతోష్, జోగి పేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **3,750 కుటుంబాల సర్వే**

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలో 3,750 కుటుంబాల సమగ్ర సర్వే నిర్వహించినట్లు కల్హేర్ ఇన్‌చార్జి ఎంపీడీఓ సంగ్రామ్ తెలిపారు. ప్రతి ఇంటా పూర్తి వివరాలు అందజేసి సహకరించాలని కోరారు. శుక్రవారం యథావిధిగా సర్వే కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణాచారి, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

◆ **మందుబాబులకు జరిమానా**

సంగారెడ్డి క్రైమ్ : పట్టణంలో ట్రాఫిక్ ఎస్‌ఐ సుమన్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద, పాత బస్టాండ్ ఆవరణలో తనిఖీలు నిర్వహించగా, ఐదు మంది వాహనదారులు మద్యం సేవించి పట్టుపడ్డారు. వారిని గురువారం సంగారెడ్డిజిల్లా కోర్టులో హాజరుపరచగా జిల్లా జడ్జి ఒక్కరికి రెండు రోజులు జైలు శిక్ష, మిగతా నలుగురికి రూ. 2000 చొప్పన జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

◆ **కనీస వేతనం చెల్లించాలి**

నారాయణఖేడ్: మున్సిపాలిటీ, పంచాయతీల్లో కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర ధరలతో పాటు అన్ని వస్తువులు, సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో చాలీచాలని వేతనాలతో కార్మికులు కుటుంబాలను పోషించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

◆ **చట్టాలపై అవగాహన**

కొండాపూర్(సంగారెడ్డి): బాలల హక్కులు, వారి కోసం రూపొందించిన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్ తెలిపారు. గురువారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, వకృత్వ పోటీలు నిర్వహించారు. రమేశ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆడపిల్లలు మొబైల్‌ను తక్కువగా ఉపయోగించాలని సూచించారు.

◆ **ఆదాయం పెంచేందుకు చర్యలు**

ఝరాసంగం(జహీరాబాద్): పాడి రైతులు ఆదాయం పెంచుకోనేందుకు చర్యలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని చీలమామిడిలో పశుసంవర్ధక శాఖ, డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారుల సూచనలతో ఆడ దూడలు పుట్టేలా చేసి ఆదాయం పెంపొందించుకునేందుకు జాగ్రత్త వహించాలన్నారు. పాల ఉత్పత్తితో పాడి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీడీఎస్ కేవికే పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్త డా. కైలాష్ పాల్గొన్నారు.

◆ **రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**



కొండాపూర్(సంగారెడ్డి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని తెర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అక్షయ ఎంపిక య్యారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. ఈ నెల 9న చేగుంటలో జిల్లా వాలీబాల్ క్రీడాపోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అండర్–14 విభాగంలో అక్షయ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. చేగుంటలో 16, 17, 18 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

◆ **గొడుగుల పంపిణీ**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని ఆత్మకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గొడుగులు, ఉచిత ఎస్‌బీఐ అకౌంట్లను అందజేశారు. మేనేజర్ నాగేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.